క్లుప్తంగా

పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం



గొండుపాలెంలో హెల్త్ కార్డులు పంపిణీ చేస్తున్న సర్పంచ్, ఎంపీడీవో

కె.కోటపాడు: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చౌడువాడ పీహెచ్‌సీ వైద్యాధికారి నిర్మల తెలిపారు. మండలంలో గొండుపాలెం, గుల్లేపల్లి గ్రామాల్లో సర్పంచ్‌లు బండారు కనక మల్లీశ్వరి, బండారు దేముళ్ల ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రజలకు హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. ఉపాధి పనులు, డ్వాక్రా మహిళల ఆర్థికాభివృద్ధి, గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారం, వ్యవసాయంపై ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రసాద్ వివరించారు. కార్యక్రమంలో అధికారులు వెంకటలక్ష్మి, నాయుడు, సోమశేఖర్, డీపీడీ ప్రసాద్ పాల్గొన్నారు.

బోనస్ ఇప్పించాలని ఆర్డీవోకు వినతి



ఆర్డీవోకు వినత పత్రం అందిస్తున్న రైతులు

నర్సీపట్నం: విశాఖ డెయిరీ పాల సొసైటీకి గతేడాది పాలు సరఫరాకు సంబంధించి బోనస్ ఇప్పించాలని మెట్టపాలెం పాడి రైతులు కోరారు. ఈ మేరకు స్థానిక ఆర్డీవో జయరాంకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ విశాఖ డెయిరీకి గతేడాది పాలు సరఫరా చేశామన్నారు. ఇటీవల కాలంలో ఏపీ ప్రభుత్వం పాల వెల్లువ పథకంలో భాగంగా అమూల్ డెయిరీకి ఒక పూట, విశాఖ డెయిరీకి రెండో పూట పాలు సరఫరా చేస్తున్నామన్నారు. అమూల్ డెయిరీకి ఒక పూట పాలు సరఫరా చేయడంతో విశాఖ డెయిరీ సిబ్బంది బోనస్ ఇవ్వడం లేదని వాపోయారు. దీనిపై స్పందించాలని కోరారు.

చురుగ్గా కులగణన సర్వే



గొలుగొండలో కలగణన చేస్తున్న వలంటీర్లు

గొలుగొండ: మండలంలో అన్ని గ్రామ సచివాలయ పరిధిలో కులగణన సర్వే చురుగ్గా సాగుతోంది. ఏఎల్‌పురం, చీడిగుమ్మల, ఏటిగైరంపేట, లింగంపేట తదితర గ్రామాల్లో గ్రామ సచివాయ సిబ్బందితోపాటు వలంటీర్లు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రతీ ఇంటికి వెళ్లి కులాల వారీగా వివరాలను సేకరించి ఆన్‌లైన్లో పొందుపరుస్తున్నామని తహసీల్దార్ ఆనందరావు తెలిపారు. నూరు శాతం కులగణన పూర్తికి ప్రజలు సహకరించాలన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష నేడు

దేవరాపల్లి: తెనుగుపూడిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించనున్నట్లు వైద్యాధికారి ఇ. పూజ్య మేఘన తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి స్థానిక హైస్కూల్ ఆవరణలో నిర్వహించే వైద్య శిబిరానికి స్పెషలిస్టు వైద్యులు వస్తారన్నారు. వైద్య సేవలతోపాటు అన్ని రకాల పరీక్షలు, ఉచితంగా మందులు అందజేస్తామన్నారు.

న్యాయ సహాయకుల కోసం దరఖాస్తులు

నర్సీపట్నం: ప్రజలకు న్యాయపరమైన సలహాలు, న్యాయ సహాయం కోసం పారా లీగల్ వలంటీర్లు (న్యాయ సహాయకులు)గా పని చేయుటకు ఆసక్తి కలిగిన వారు ఈ నెల 31వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని నర్సీపట్నం న్యాయ సేవాధికారి సంస్థ అధ్యక్షుడు పఠాన్ సీయాజ్ ఖాన్ తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తుతోపాటు పాస్‌ఫొటో, ఆధార్‌కార్డు, విద్యార్హత సర్టిఫికెట్ల నకళ్లు జత చేయాలని సూచించారు. ఎంపికైన వారికి ఎటువంటి వేతనం ఉండదని తెలిపారు.

గృహోపకరణాల దగ్ధం

రావికమతం: గుడ్డిపలో సోమవారం రాత్రి హైవోల్టేజీతో గృహోపకరణాల దగ్ధమయ్యాయి. గ్రామానికి చెందిన పెద్దాడ సత్యారావు, గుమ్మాల దేముడు, జోగినాయుడు తదితరులకు చెందిన మూడు టీవీలు, నాలుగు ఫ్యాన్లు కాలిపోయాయి. గ్రామ శివారులో సాయంత్రం కోతులు విద్యుత్ లైన్లపై నుంచి ఎగురుతూ తీగలపై పడటంతో ఒక్కసారిగా సరఫరా ఎక్కువై ఈ ప్రమాదం చోటు చేసుకుందని గ్రామస్తులు తెలిపారు.



రావికమతంలో ఒక ఇంట రంగుల ముగ్గులో శ్రీరామ దీపాల కాంతులు



నాతవరం: వెన్నలపాలెంలో ప్రత్యేక దుస్తులతో భజనలు చేస్తున్న మహిళలు



మాడుగుల: 14వ వార్డు, అర్బన్ కాలనీ, హైస్కూల్ కాలనీ వాసులు సమర్పించిన భారీ లడ్డూ



దేవరాపల్లి రామాలయంలో భజనలు చేస్తున్న భక్తజనం



మాకవరపాలెం: తూటిపాలలో జెండాలతో విద్యార్థుల ర్యాలీ

అంతా.. రామమయం

- పులకించిన భక్తజనం
- భక్తితో దీపాలు వెలిగించిన మహిళలు
- గ్రామ గ్రామాన రామాలయాల్లో పూజలు, భజనలు
- ఇంటింటిపై, వీధి వీధినా ఎగిరిన కాసాయ జెండాలు

రామనామంతో గ్రామాలన్నీ హోరెత్తాయి. ఎక్కడ చూసినా జై శ్రీరామ్ స్మరణతో మార్మోగాయి. వీధి వీధినా ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సందడి చోటు చేసుకుంది. అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకుని శ్రీరాముని శోభాయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. వందలాది మంది మహిళలు కలశాలతో ఊరేగింపుగా పాల్గొన్నారు. అన్ని రామాలయాల వద్ద అన్న సమారాధనలు నిర్వహించారు. పలుచోట్ల కోలాటాలు, భజనల ప్రదర్శనతోపాటు ఇళ్లపై వాహనాలపై శ్రీరాముని, హనుమాన్ జెండాలను కట్టి భక్తిభావం చాటుకున్నారు.



చీడికాడ: దిబ్బపాలెంలో సారె ఊరేగింపు



మాడుగుల రూరల్: ఎం. కోటపాడులో భక్తులతో డిప్యూటీ సీఎం బూడి



రావికమతం: తట్టబందలో నూతన రామాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో విప్ ధర్మశ్రీ



రోలుగుంట: కర సేవకులను సన్మానించిన జీవకారుణ్య, సిద్ధి వినాయక కమిటీ సభ్యులు



చీడికాడ: అర్జునగిరిలో ఊరేగింపుగా భక్తులు



మాకవరపాలెంలో సీతారాములకు లక్ష తులసి పూజలు



దేవరాపల్లిలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన మహిళల కోలాట ప్రదర్శనలు

చోడవరం/మాడుగుల/మాడుగులరూరల్/రావికమతం/బుచ్చెయ్యపేట/గొలుగొండ/కె.కోటపాడు/దేవరాపల్లి/రోలుగుంట/నాతవరం/చీడికాడ/మాకవరపాలెం: అయోధ్య రామ మందిర విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా మాడుగుల మండలం ఎం. కోటపాడు రామాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ హిందువుల ఆరాధ్య దైవం అయోధ్యలో రామ మందిర నిర్మాణం, విగ్రహ ప్రతిష్టతో ప్రతి పల్లెలో పండగ వాతావరణం నెలకొందన్నారు.

- రావికమతం మండలం తట్టబందలో నూతన రామాలయంలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పూజలు చేశారు. అన్నసమారాధనలో పాల్గొని వడ్డన చేశారు. ఆలయాభివృద్ధికి తన నిధుల నుంచి రూ.లక్ష, టీటీడీ నుంచి రూ.10 లక్షలు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.

– చోడవరం మండలం గోవాడలో ఏఎంసీ చైర్మన్ ఏడువాక సత్యారావు ఆధ్వర్యంలో రామాలయంలో శ్రీరాముని జన్మవృత్తాంతంపై ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించారు. ఆధ్యాత్మిక కర్త రేజేటి చారి ఆధ్వర్యంలో జైశ్రీరామ్ నినాదాలతో ర్యాలీ చేశారు.

- మాడుగులలో మూడు వేల మంది భక్తులు భారీ ఊరేగింపు చేసి సీతమ్మవారికి సారె సమర్పించారు. ప్రతి ఇంటా అయిదు దీపాలు వెలిగించి మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. జగ్గన చవిడి యూత్ ఆధ్వర్యంలో అన్నసమారాధన నిర్వహించారు. ఎంపీపీ రామధర్మజ, తదితరులు పాల్గొన్నారు. 108 కేజీల భారీ లడ్డూను ఊరేగించి కొబ్బరితోటలో సీతారాములోరికి సమర్పించారు.
- కె.కోటపాడు మండలం ఎ.కోడూరు రామాలయంలో భక్తులు హరేరామ–హరేకృష్ణ నామ సంకీర్తనను 24 గంటల పాటు నిర్వహించారు.
- దేవరాపల్లి రామాలయంలో ఆలయ ధర్మకర్త కిలపర్తి భాస్కరరావు ఆధ్వర్యంలో చిన్నారులు, మహిళల కోలాట ప్రదర్శన నిర్వహించారు. బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సమయంలో బాణసంచా కాల్చారు. ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, కొప్పుల వెలమ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వరదపు రెడ్డి సింహాచలంనాయుడు పాల్గొన్నారు.
- రోలుగుంట మండలం కొవ్వూరులో నూతన రామ మందిరంలో రామలక్ష్మణ, సీత విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ట చేశారు. ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, సర్పంచ్ కాంతమ్మ దంపతులు పూజలు చేశారు. రోలుగుంటలో జీవకారుణ్య, సిద్ధి వినాయక సంఘ సభ్యుల ఆధ్వర్యంలో కర సేవకులు వబ్బలరెడ్డి రాజబాబు(తూటిపాల)అప్పారావు మాస్టారు(కొత్తకోట), ముక్కు నర్సింగరావు (భోగాపురం), బి.శ్రీను (రోలుగుంట)లను ఘనంగా సత్కరించారు
- చీడికాడ మండలం అప్పలరాజుపురంలో ఎంపీపీ కురచా జయమ్మ నారాయణమూర్తి, తంగుడుబిల్లిలో జెడ్పీటీసీ లాలం శారదాజానకీరాం, జేబీపురంలో పార్టీ మండలాధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు, వైస్ ఎంపీపీ స్వాతికొండబాబు, కోనాంలో వైస్ ఎంపీపీ కిముడు చిన్నమ్మలు పూజలు చేశారు.



రావికమతంలో ఒక ఇంటిపై శ్రీరామ, హనుమాన్ జెండాలకు నమస్కరిస్తున్న కుటుంబీకులు



బుచ్చెయ్యపేట: పొట్టిదొరపాలెంలో లవకుశ వేషధారణలో బాలుడు



రావికమతం: కొత్తకోట రామాలయంలో సీతారాముల ముగ్గు వేస్తున్న యువతి



మాడుగుల రూరల్: కె.జె.పురంలో శోభాయాత్రలో భక్తులు



కె.కోటపాడు: ఎ.కోడూరులో హరేరామ -హరే కృష్ణ నామసంకీర్తనలో భక్తులు



రోలుగుంట: విగ్రహాల ఊరేగింపులో ఎంపీపీ శ్రీనివాసరావు, సర్పంచ్ కాంతమ్మ దంపతులు



రోలుగుంట: ఆలయం శిఖరానికి విసురుతున్న బూరెలను పట్టుకుని సందడి చేస్తున్న భక్తులు



రావికమతం: చిలకవానిపాలెంలో కలశాలతో ఊరేగింపు చేస్తున్న భక్తులు



గొలుగొండ: లింగంపేట రామాలయం వద్ద భజన కీర్తనలు ఆలపిస్తున్న భక్తులు



కె.కోటపాడు: కె.కె.అగ్రహారం రామాలయం వద్ద అన్నసమారాధన



బుచ్చెయ్యపేట: వడ్డాదిలో భజనలు, పూజలు చేస్తున్న మహిళలు

రాష్ట్రంలో సంక్షేమ పాలన

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



ఎం.కోటపాడులో మహిళలతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు

మాడుగుల రూరల్: ఆరోగ్యకరమైన గ్రామాలు ఏర్పడాలంటే, సమపాళ్లలో అభివృద్ధితోపాటు సంక్షేమాన్ని అందించాలనే భావనతో రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతుందని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఆయన ఎం. కోటపాడు, వల్లాపురం గ్రామాల్లో 520 ఇళ్లను సందర్శించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా ఎస్సీ కాలనీలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ నాల్గో విడత వైఎస్సార్ ఆసరా నగదు మంగళవారం సీఎం బటన్ నొక్కి లబ్ధిదారులు ఖాతాలో వేస్తారన్నారు. అవసరమైన చోట విద్యుత్ వైర్లు, స్తంభాలను మార్పు చెయ్యాలని, శిథిలావస్థకు చేరిన ఎస్సీ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి రూ.37.50 లక్షలతో ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలని పీఆర్ జేఈను ఆదేశించారు. సచివాలయం పరిధిలో 163 మంది లబ్ధిదారులకు జగనన్న గృహాలు మంజూరు కాగా, నిర్మాణం పూర్తి చేసుకున్న వారికి ఉచితంగా విద్యుత్ మీటర్లు అందజేస్తామన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా రూ.1.48 కోట్లతో 1,050 ఇళ్లకు కుళాయిలు, 20 వేల లీటర్ల నీటి ట్యాంకు ఏర్పాటు చేశామన్నారు. ఐదేళ్ల వ్యవధిలో 962 మంది లబ్ధిదారులకు 23 కోట్ల 49 లక్షల 53 వేల 336 రుపాయల లబ్ధి చేకూరిందన్నారు. ఎంపీపీ వేమవరపు రామధర్మజ, వైస్ ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్, కె. శ్రీనివాస్, జెడ్పీటీసీ కె. రమణమ్మ, ఏఎంసీ చైర్మన్ శానాపతి కొండలరావు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు శానాపతి శేషఫణి, కోట్ని లక్ష్మి, శానాపతి గంగాధర్, కరణం రాము, ఎంపీటీసీ సభ్యురాలు కోట్ని సూర్యకుమారి, ఇతర గ్రామాల సర్పంచ్‌లు గొల్లవిల్లి సంజీవిరావు, జామి రమణబాబు, కర్రి గణేశ్, యడ్ల కళావతి, అల్లాడ నాగేశ్వరరావు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జులు కాళ్ల రాము, కోరుకొండ చెల్లంనాయుడు, బొద్దాపు భాస్కరరావు, గొల్లవిల్లి రాజేశ్, మండల సచివాలయాలు కన్వీనర్ బీ శ్రీనివాసరావు, నాయకులు పడాల అప్పలనాయుడు, మళ్ల కన్నబాబు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి


నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



విజేత జట్టుకు క్రికెట్ కిట్లు అందిస్తున్న ఎమ్మెల్యే

నర్సీపట్నం: యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తెలిపారు. ఆడుదాం – ఆంధ్రాలో భాగంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి క్రికెట్ పోటీల్లో విజేత జట్టుకు క్రికెట్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోటీలు నిర్వహించడం వల్ల గ్రామీణ యువతలో క్రీడా నైపుణ్యం వెలుగులోకి వస్తుందన్నారు. మున్సిపల్ కమిషనర్ రవిబాబు, వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, ఎంపీపీ సుర్ల రాజేశ్వరి పాల్గొన్నారు.

స్థల కేటాయింపునకు చర్యలు



హెచ్‌ఎంతో చర్చిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్‌నాయుడు

నాతవరం: తాండవ గిరిజన ఆశ్రమ పాఠశాలలో అదనపు భవనాల నిర్మాణానికి స్థలాన్ని కేటాయిస్తామని తహసీల్దార్ ఎస్.ఎస్.వి.శ్రీనివాస్‌నాయుడు తెలిపారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో హెచ్‌ఎం సత్యనారాయణతో చర్చించారు. పాఠశాలలో వసతి సమస్య తీర్చేందుకు ప్రభుత్వం రూ.3.50 కోట్లు మంజూరు చేసిందన్నారు. ఈ మేరకు ఇరిగేషన్ తాండవ ప్రాజెక్టుకు చెందిన ఖాళీ స్థలం కేటాయింపునకు కలెక్టరుకు నివేదిస్తామని తెలిపారు.

27న భీమిలి బహిరంగ సభకు తరలిరండి



మాట్లాడుతున్న ఎంపీపీ రాజేశ్వరి, జెడ్పీటీసీ కర్రి సత్యం, భాస్కరరావు, బాబూరావు



మాట్లాడుతున్న ఎంపీపీ జగన్‌మోహన్

కె.కోటపాడు/దేవరాపల్లి: భీమిలిలో ఈ నెల 27న సీఎం జగన్ బహిరంగ సభకు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని ఎంపీపీలు రెడ్డి జగన్‌మోహన్, రాజేశ్వరి, జెడ్పీటీసీ కర్రి సత్యం కోరారు. సర్పంచ్, ఎంపీటీసీ, ముఖ్య నాయకులతో సోమవారం దేవరాపల్లి, కె.కోటపాడు మండల పరిషత్ కార్యాలయాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీలు మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు మండలంలో అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున బయలుదేరాలని కోరారు. రాష్ట్రంలో పేదలకు కలిగిన మేలు, ఎన్నికల మేనిఫెస్టోలో 99 శాతం హామీల అమలు, అవినీతి రహిత పాలన అందించారన్నారు. మరలా ఇదే పాలన మనం పొందాలంటే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీని తిరిగి గెలిపించుకోవాలన్నారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కిలపర్తి భాస్కరరావు, మండలాధ్యక్షుడు బూరె బాబూరావు, వైస్ ఎంపీపీలు చింతల బుల్లిలక్ష్మి, ఉగ్రాకుల గంగాభవానీ, పార్టీ యువజన విభాగం మండలాధ్యక్షుడు గొర్రుపోటు వెంటకరావు, సర్పంచ్, ఎంపీటీసీలు బండారు ముత్యాలనాయుడు, బోళం కృష్ణారావు, వంటాకు శ్రీను, దొగ్గ ఉమాశంకర్, లెక్కల గోపి, గంతకర్ల సతీష్, ద్వారపూడి శ్రీను, ఆదిరెడ్డి వెంకటరావు, వర్రి రామునాయుడు, రొంగలి రమేష్, నెక్కల గోపి పాల్గొన్నారు.

ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల



బంగారుమెట్ట పోలింగ్ కేంద్రంలో ఓటర్ల జాబితా పరిశీలిస్తున్న గ్రామస్తులు

బుచ్చెయ్యపేట: ముసాయిదా ఓటర్ల జాబితాను అధికారులు సోమవారం విడుదల చేశారు. బుచ్చెయ్యపేట మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద రెవెన్యూ అధికారులు అందుబాటులో ఉంచారు. మండలంలో 62 పోలింగ్ బూతులున్నాయి. 105 నుంచి 167 పోలింగ్ కేంద్రం వరకు ఫొటోలు, పేర్లతో కొత్త ఓటర్ల జాబితాను ఉంచారు. ఈ మేరకు ఓటర్లు జాబితాలో పేర్లు ఉన్నాయో లేదో సరిచూసుకోవాలని తహసీల్దార్ అరుణ్‌చంద్ర తెలిపారు.

నర్సీపట్నం నియోజకవర్గంలో...

నర్సీపట్నం: నియోజకవర్గ పరిధిలో తుది ఓటర్ల జాబితా విడుదల చేశామని నర్సీపట్నం ఇన్‌చార్జి తహసీల్దార్ అన్నాజీరావు తెలిపారు. గొలుగొండ మండలంలో స్త్రీ, పురుషులు మొత్తం 40,584, నాతవరం మండలంలో 50,706, నర్సీపట్నంలో 71,757, మాకవరపాలెంలో 45,826 ఓట్లు నమోదైనట్లు పేర్కొన్నారు. నియోజకవర్గం మొత్తం 2,08,873 ఓట్లు ఉన్నాయన్నారు.

జిల్లా స్థాయి ఎడ్ల బళ్ల విజేత నర్సయ్యపేట

కొత్తపెంటలో ఘనంగా పైడిమాంబ తీర్థం



కొత్తపెంటలో ఎడ్ల బళ్ల పోటీలు ప్రారంభిస్తున్న సర్పంచ్ వెంకటరావు



చౌడువాడలో సీతారాములకు పూజలు చేస్తున్న భక్తులు

దేవరాపల్లి: కొత్తపెంటలో పైడిమాంబ తీర్థం సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా స్థాయి ఎడ్లబళ్ల పోటీల్లో విజేతగా నర్సయ్యపేట ముమ్మిన రవితేజ ఎడ్లు నిలిచాయి. తొలుత ఈ పోటీలను సర్పంచ్ రొంగలి వెంకటరావు, గ్రామ పెద్దలు జెండా ఊపి ప్రారంభించారు. 12 ఎడ్ల బళ్లు పాల్గొనగా, హోరాహోరీగా సాగిన ఈ పోటీలను తిలకించేందుకు పరిసర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. తర్వాత రెండు నుంచి ఆరు స్థానాల్లో వేచలపు వెంకటరమణ(లక్కవరం), మజ్జి రాజేష్(చుక్కపల్లి), ముమ్మిన నూకరాజు(నర్సయ్యపేట), అభయ ఆంజనేయ స్వామి(మేడిచెర్ల), పైడిమాంబ(కొత్తపెంట) ఎడ్లు నిలిచాయి. వీరికి వరుసగా రూ.10 వేలు, రూ.8 వేలు, రూ.6 వేలు, రూ.4 వేలు, రూ.2 వేలు, రూ.వెయ్యి చొప్పున బహుమతులను సర్పంచ్, గ్రామ పెద్దలు అందజేశారు. రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

ప్రతి వీధికి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం



సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనలో అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తున్నారని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తెలిపారు. సోమవారం నర్సీపట్నం మున్సిపాలిటీ 28వ వార్డులో తొమ్మిది అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. వీటిలో వార్డు పరిధిలో అయ్యన్న కాలనీ, ఆర్అండ్‌బీ భవనం పరిధిలో ఒక బోరు, ఆరు సీసీరోడ్లు, రెండు డ్రైనేజీ పనులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో ప్రతీ వీధికి అన్ని మౌలిక సదుపాయాల కల్పిస్తామన్నారు. దీంట్లో భాగంగానే తాగునీరు, సీసీరోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, మున్సిపల్ కమిషనర్ రవిబాబు, డీఈఈ సత్యనారాయణ, పార్టీ పట్టణాధ్యక్షుడు ఏకా శివ, నాయకులు బేతిరెడ్డి విజయ్, చోటి, గంటా లలిత, రోజా పాల్గొన్నారు.